# • గ్రూప్-2కు 'కౌన్సెలింగ్' చేపట్టాలి: అభ్యర్థులు

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ 1999లో విడుదల చేసిన గ్రూప్-2 సర్వీసెస్ నోటిఫికేషన్ ఉద్యోగ నియామకాలకు కౌన్సెలింగ్ పద్ధతిని అనుసరించాలని అప్పట్లో సెలెక్షన్‌కు దూరమైన అభ్యర్థులు కోరుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలుపరుస్తూనే.. అన్ని ఖాళీలు భర్తీ అయ్యేలా కౌన్సెలింగ్ నిర్వహిస్తే న్యాయం జరుగుతుందని వివరిస్తున్నారు. ప్రస్తుత పద్ధతిలో నియామకాలు చేపడితే 16ఏళ్ల నిరీక్షణకు ప్రతిఫలం దక్కదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల్లో చాలా మంది గతంలో జరిగిన గ్రూప్-1, సివిల్స్, ఇంజనీరింగ్. తదితర ఉద్యోగాల్లో చేరిపోయారన్నారు. వారిని ఇప్పుడు ఎంపిక చేస్తే.. గ్రూప్-2 ఉద్యోగాల్లో చేరే అవకాశం ఉండదని తెలిపారు. దీంతో మళ్లీ పోస్టులు ఖాళీగా ఉంటాయి తప్ప.. కింద ఉన్న అభ్యర్థులతో వాటిని భర్తీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ పరిస్థితులలో కౌన్సెలింగ్ ద్వారా నియామకాలు చేపడితే అభ్యర్థులకు తగిన న్యాయం జరిగి, మిగిలిన ఉద్యోగాలను క్యారీ ఫార్వర్డ్ చేసేందుకు అవకాశం ఉంటుందని అభ్యర్థులు వివరిస్తున్నారు.